# ప్రధానమంత్రి మోడీ మహిళలకు సాధికారత కల్పించారు

## - రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్

హైదరాబాద్, మార్చ్08(కెరటం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారని, అయితే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడగకుండానే మహిళలకు సాధికారత కల్పించారని రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ తెలిపారు. కొండాపూర్ మసీదు బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల 'శక్తి వందన్' సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొత్త పార్లమెంట్ హౌస్‌లో నారీ శక్తి వందన్ అధినియం లేదా మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారన్నారు. అత్యంత ముఖ్యమైన, శక్తివంతమైన మంత్రిత్వ శాఖలను మహిళలు కలిగి ఉన్నారన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన మంత్రి వర్గంలో ఉన్నారన్నారు. ఆమె గతంలో రక్షణ మంత్రిగా కూడా పని చేశారన్నారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ స్మృతి ఇరానీ నిర్వహిస్తున్నారని చెప్పారు. పదకొండు మంది మహిళా మంత్రులు ఉన్నారని తెలిపారు.

ఏ ప్రభుత్వం దగ్గర అయినా, ఏ ప్రధానమంత్రి దగ్గర అయినా ఇంత పెద్ద ఎత్తున మహిళా మంత్రుల బృందం లేదన్నారు. రాబోయే 25 ఏళ్లలో నాలుగు జనాభా ప్రవాహాలను అభివృద్ధి చేయాలని ప్రధాన మంత్రి తీర్మానం చేశారన్నారు. దీనిని కర్తవ్య కాలం అని పిలుస్తారన్నారు. జనాభాలో 50 శాతం మంది




మహిళలు ఉన్నారన్నారు. ప్రపంచంలోని 65 శాతం యువ జనాభాతో భారతదేశాన్ని యువ దేశంగా మార్చారన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద 21 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో ఆరు వేలు చొప్పున జమ చేశారన్నారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపలేదన్నారు. ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి పనులకు సమాన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రంగా ఉన్నప్పటికీ, టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటును ప్రకటించిన ఏడు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటన్నారు. అనేక కొత్త ప్రాజెక్టులను ప్రారంభిం చడం ద్వారా దేశ అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కలవన్నారు. మోడీ దార్శనికతలో మహిళలకు నాయకత్వం వహించే శక్తిని ఇవ్వడం అన్నారు. మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని ఆయన ఆకాంక్షిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారత్‌ను నెంబర్ వన్ దేశంగా మార్చాలని ప్రధాని మోదీ సంకల్పించారన్నారు. మహిళల ప్రమేయం, సాధికారత లేకుండా భారతదేశం పురోగమించదని ఆయన బలంగా విశ్వసిస్తున్నారని, మహిళా సాధికారతపై దృష్టి సారించి ముద్రా రుణం వంటి అనేక పథకాలు మరియు కార్యక్రమాలకు బిజెపి రూపం ఇచ్చింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, మహి ళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి సమతా, రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు..

## - నేషనల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరీ ఎస్ స్వరూప్

హైదరాబాద్, మార్చ్08(కెరటం ప్రతినిధి)

మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరీ ఎస్ స్వరూప్ తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలో అతిపెద్ద బీఎన్ఐ చాప్టర్ 'బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్' ఆధ్వర్యంలో హైదరాబాద్ పార్క్ హయత్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరీ ఎస్ స్వరూప్ మాట్లాడుతూ బీఎన్ఐ నెట్‌వర్కింగ్ శక్తి అద్భుతమైనదన్నారు. ఎంఎస్ఎంఈ అనేది ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సంస్థ అన్నారు. ఇది ఎంఎస్ఎంఈ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ రంగంలో అగ్రగామిగా ఉందన్నారు. ఇన్స్టిట్యూట్ కెపాసిటీ బిల్డింగ్, రీసెర్చ్, కన్సల్టెన్సీ, స్కిల్లింగ్, ఎడ్యుకేషన్, ఎక్స్‌టెన్షన్‌పై దృష్టి పెట్టి అనేక సేవలు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు సమాన హక్కులు ఉండాలన్నారు. మహిళలకు ప్రత్యేకమైన అనేక లక్షణాలు ఉన్నాయన్నారు. వాటిలో మహిళలు మాత్రమే సమర్థంగా



ఉంటారన్నారు. అందులో ముఖ్యంగా సహనం, సామాజిక నైపుణ్యాలు, ఒప్పించే శక్తి, సానుభూతి, చర్చల నైపుణ్యాలు కావచ్చన్నారు. వీరు సేల్స్, హెచ్ఆర్, కౌన్సెలింగ్, క్రియేటివిటీ, రిలేషన్ షిప్ మేనేజర్లు, అకౌంట్ సర్వీసింగ్ తదితర వృత్తులలో రాణిస్తారన్నారు. అయితే, మహిళలను భాగస్వామ్యం చేయకపోవడం, సమాన అవకాశాలు ఇవ్వకపోవడం వల్ల, వాళ్ల ప్రతిభను సమర్ధవంతంగా ఉపయోగించుకోలేక పోతున్నామని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలో అతిపెద్ద బీఎన్ఐ చాప్టర్ అయిన బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ 121మంది సభ్యులతో ఉంది. బీఎన్ఐ క్యాపిటల్ 25 మంది బలమైన మహిళా వ్యాపారవేత్తలతో ఈ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో మహిళా సభ్యులను కలిగి ఉంది. ఈ వేడుకలలో వివిధ వ్యాపార రంగాలకు చెందిన 30 మంది మహిళా వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. 206 వ్యాపార రిఫరల్స్‌ను మార్పిడి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ క్యాపిటల్ అధ్యక్షుడు సందీప్ జైన్, వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం ఆది, కార్యదర్శి, కోశాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం మార్చ్08(కెరటం ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 28వ వార్డులోని రామా టాకీస్ ఏరియా నందు పట్టణ ప్రముఖ యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ వారి ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖ న్యాయవాది రుద్రంపూర్ ఎంపీటీసీ ఆర్తి మక్కాడ్ అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇందిరానగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని లోగాని జ్యోతి పాల్గొని మహిళా దినోత్సవం యొక్క ఆవశ్యకతను విశిష్టతను మహిళా ప్రాశస్త్యం తెలియజేసినారు. తర్వాత మహిళలందరూ విచ్చేసిన ముఖ్య మహిళా ప్రముఖులను సత్కరించినారు. మహిళ సన్మాన గ్రహీతలు సింగరేణి సేవా సమితి కార్పొరేట్ కార్యదర్శి మరియు నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ మునిలా, పట్టణ ప్రముఖ న్యాయవాది చుంచు పల్లీ మండలం రుద్రంపూర్ ఎంపీటీసీ ఆర్తి మక్కాడ్, ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయు రాలు లోగాని జ్యోతి, కళ్యాణి ఆనందగని జడ్పీహెచ్ఎస్. హెచ్.ఎం. జి. లక్ష్మీ తదితరులకు విచ్చేసిన పెద్దలందరూ సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆచార్య మధ్యల శివకుమార్, పట్టణ సీనియర్ జర్నలిస్టు లోగాని శ్రీనివాస్, గుమలాపురం సత్యనారాయణ, స్టీఫెన్, రాంబాబు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.





## శ్రీ నేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం మార్చ్08(కెరటం ప్రతినిధి)

శ్రీ నేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, శ్రీ నేత్ర ఫౌండేషన్ కె సంధ్య, సఖి సభ్యులు మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ తమ తమ అనుభవాలను, అభిప్రాయాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి మహిళ ధైర్యంగా ఉండాలని, చిన్న చిన్న విషయాలకు అధైర్యపడకుండా ముందుకు సాగాలని, ప్రతి రంగంలోనూ మహిళ ముందంజలో ఉండాలని తెలియచేశారు. విద్యార్థులు ప్రతి చిన్న విషయానికి మనస్థాపానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని, మనోధైర్యంతో ముందుకు సాగాలని తెలిపారు. శ్రీ నేత్ర ఫౌండేషన్ కె సంధ్య మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. 365 రోజులు మహిళని గౌరవించాల్సిన అవసరం ఉన్నదని మహిళా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి మహిళను గౌరవించాలని వారన్నారు. చెల్లిగా అక్కగా తల్లిగా భార్యగా కూతురుగా జీవితంలో ఎన్నో పాత్రలు పోషించేది ఒక మహిళ మాత్రమేనని అటువంటి మహిళను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కె సంధ్య, సఖి సెంటర్ అడ్మిన్ జె శుభశ్రీ, సైకో సోషల్ కౌన్సిలర్ రాజమణి, కేస్ వర్కర్ వసంత, శారద, డీహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ జహేద, సాహితీ అడ్వకేట్ మల్లెల ఉషారాణి, మగ్గం వర్క్ సుజాత, 30 వ వార్డ్ ఆర్‌పి శారద తదితరులు పాల్గొన్నారు.